# ప్రతిభ ఒకరి సొత్తు కాదు




తాము గీసిన చిత్రాలను చూపుతున్న విద్యార్థులు

**బళ్లారి, న్యూస్‌టుడే:** విద్యార్థులు వేసవిలో టీవీ, వీడియో గేమ్స్, సినిమా, బుల్లితెర మోజులో పడకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి వేసవి శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయని ఏసీసీ మహిళా క్లబ్ అధ్యక్షురాలు మోనికా భగత్ పేర్కొన్నారు. కుడతిని సిమెంట్ వర్క్స్, ఫోరం ఫర్ రూరల్ డెవలప్‌మెంట్, ఎ.సి.సి. సురక్ష సంయుక్తాధ్వర్యంలో వేణివీరాపురం, సిద్దమ్మనహళ్లి పాఠశాలల్లో 4 నుంచి 9వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం కుడతినిలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేసి ఆమె అభినందించారు. అనంతరం మాట్లాడుతూ సంచార నియమాలు, విద్యుత్తు సురక్షిత, పరిసర కాలుష్యం, స్వచ్ఛభారత్, వ్యక్తిగత శుభ్రత తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన పెంచేందుకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించామన్నారు. ప్రముఖులు రామాంజులు, అభిషేక్ బిస్వాస్, శంకరగౌడ, లక్ష్మీనారాయణ, విజయ్‌కుమార్, వెంకటేష్, ఆరతి తదితరులు హాజరయ్యారు.